
MOTHER
INDIA
CALLING
Making Elections Accessible
ENROL AS
VOTER TODAY
ITSELF
KRISHNA DISTRICT
ANDHRA PRADESH

ఈనాడు 31-10-2018




పవిత్ర సంగమం ప్రాంతంలో తీర్చిదిద్దిన అతిపెద్ద రంగవల్లిక

# మన దేశం.. మన ఓటు

- ఓటు హక్కు నమోదు అవగాహనపై **4,66,293** చ.అ. భారీ రంగవల్లిక
- పవిత్ర సంగమం వద్ద **30** నిమిషాల్లో సిద్ధం చేసిన విద్యార్థులు, ఉద్యోగులు
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

6లో

ఈనాడు 31-10-2018



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాన్ని అందుకుంటున్న రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సిసోడియా. చిత్రంలో కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ విజయకృష్ణన్

# ఓటు హక్కు నమోదుపై భారీ రంగవల్లిక

ఈనాడు డిజిటల్, విజయవాడ: కృష్ణా జిల్లా యంత్రాంగం బృహత్తర ఆలోచన.. సుమారు 5 వేల మందికి పైగా ఉద్యోగులు, విద్యార్థులు కలిసి 30 నిమిషాల్లో సృష్టించిన అద్భుతం కృష్ణా జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలిపింది. ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం ప్రాంతంలో మంగళవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో ప్రజలకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మూడు రంగులతో భారీస్థాయిలో భారతదేశ పటాన్ని, మధ్యలో ఎన్నికల సంఘం చిహ్నం ఏర్పాటు చేశారు. 4,66,293 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ పెద్ద ముగ్గు దేశంలో అతిపెద్ద రంగవల్లికగా నిలిచింది. గతంలో 4,21,000 చదరపు అడుగులతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో నెలకొల్పిన రికార్డ్‌ని ఇది అధిగమించింది. 350 టన్నుల రాతిఉప్పులో వివిధ రంగులను కలిపి 122 గ్రిడ్లుగా ఈ భారీ ముగ్గును తీర్చిదిద్దారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సిసోడియా, ఇండియన్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ (ఐబీఆర్) ప్రతినిధి రాకేష్ కుమార్‌వర్మ, జేసీ విజయకృష్ణన్, నాయకులు హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సిసోడియాకు పసిడి పతకం, ధ్రువపత్రాన్ని ఐబీఆర్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. ఓటు హక్కును సరైన విధంగా వినియోగించుకోవడం ప్రజలందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈనాడు అమరావతి 31-October-2018

## చైతన్య రంగోలీ



ఓటు హక్కు నమోదుపై చైతన్యం కలిగించేలా కృష్ణాజిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంగళవారం భారీ రంగోలీని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వలంటీర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

20లో

ఈనాడు అమరావతి 31-October-2018

# ఓటు రంగోలి



పవిత్ర సంగమం ప్రదేశంలో రంగులు నింపక ముందు ఇలా..



ఓటు నమోదు చైతన్యంపై రంగులు నింపిన తరువాత ఇలా..



- ❖ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం
- ❖ సమష్టి కృషితో కార్యక్రమం విజయవంతం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

భారతదేశంలో అతిపెద్ద రంగోలి చిత్రీకరణకు ఇబ్రహీంపట్నం సమీపంలో పవిత్ర సంగమం ప్రాంతం వేదికగా నిలిచింది. ప్రజలకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించడానికి జిల్లా యంత్రాంగం మంగళవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కించుకోవడంతో కృష్ణాజిల్లా ఖ్యాతి రెపరెపలాడింది. కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సిసోడియా, తదితర అధికారులు, నాయకులు, ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ సమష్టి కృషితో ఈ రికార్డు సాధించామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరికీ ఆయుధమని, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన సువర్ణావకాశమని చెప్పారు. అర్హత గల పౌరులందరూ బాధ్యతతో ఓటు కోసం నమోదు చేసుకొని, సరైన విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 47లక్షల జనాభా ఉండగా సెప్టెంబరు ఒకటి నాటికి 30.51 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా నమోదయ్యాయని, ఈ రెండు నెలల్లో 1,40,000 మంది ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు.

**అందరి సమన్వయంతో.. :** రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది మూడు రోజుల పాటు సంగమ ప్రాంతంలో కృషి చేయడంతో మంగళవారం నిర్వహించిన రంగవల్లి కార్యక్రమం విజయవంతమైంది. ఉదయం 10.35కు ప్రారంభమై 11.05 నిమిషాలకు పూర్తయింది. కార్యక్రమంలో పాల్గొన్న వేలాదిమందికి జేసీ-2బాబురావు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బంది తమతో పాటు ఉన్న విద్యార్థులకు సూచనలు ఇస్తూ ఈ రికార్డును సాధించారు. సైకత శిల్పి బాలాజీ ప్రణాళికతో సాగిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం, భవానీపురానికి చెందిన రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహించారు.



రికార్డు ధ్రువపత్రంతో కలెక్టర్ లక్ష్మీకాంతం, అధికారులు, ఉద్యోగులు

# పవిత్ర సంగమంలో సందడే సందడి

- గిన్నిస్ బుక్ రికార్డును తిలకించేందుకు జనం బారులు
- ఐదు రోజుల అధికారుల యజ్ఞం విజయవంతం




ఉప్పుతో దేశ చిత్ర పటాన్ని అద్దుతున్న విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది

పవిత్ర సంగమం(ఇబ్రహీంపట్నం), **అక్టోబరు 30:** ఓటు నమోదు అవగాహన కోసం భారతీయ ఎన్నికల సంఘం పవిత్ర సంగమంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వినూత్న కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. ఐదు రోజులుగా అధికారులు రంగుల వల్లీ కోసం చేపట్టిన యజ్ఞం విజయవంతం కావటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు పది ఏకరాల్లో (4.66చదరపు గజాల్లో) 122 బ్లాక్‌లు విభజించి, 300 టన్నుల ఉప్పును నాలుగు రంగులుగా కలిపి 2550 సిబ్బంది 30 నిమిషాల్లో ప్రపంచ భారీ రంగోలి చిత్రంను వేసి గిన్నిస్‌బుక్ రికార్డు నెలకొల్పారు. ఉదయం నుంచి పవిత్ర సంగమంలో విద్యార్థులు, అధికారులు, రెవెన్యూ సిబ్బందితో పాటు సందర్శకులతో సందడి నెలకొంది. కార్యక్రమంలో ఎటు వంటి అపశృతులు జరగకుండా అధికారులు పకడ్బందిగా వ్యహరించారు. జాయింట్ కలెక్టర్-2 బాబురావు మొదటి నుంచి సూచనలు, సలహాలతో కార్యక్రమంను ముందుకు నడిపి సఫలీకృతమయ్యారు. ప్రతి విభాగంనకు తహసీల్దార్లను బాధ్యులు చేయటంతో భారతదేశ చిత్ర పటంను తక్కువ సమయంలో పూర్తి చేశారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు చిత్ర పటంను వీక్షించేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చారు.



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

31 అక్టోబరు 2018



పవిత్ర సంగమం దగ్గర 4.66 లక్షల చ.అ. భారతదేశ చిత్రం

# ఓటేద్దాం రండి!

**ఈసీ పిలుపుతో భారీ రంగోలీ.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు**




ధ్రువపత్రంతో కృష్ణాజిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం దంపతులు

విజయవాడ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): రాజధాని కొలువైన కృష్ణాజిల్లా మరో కీర్తిని సాధించింది. త్వరలో గిన్నిస్‌బుక్‌లోనూ స్థానం సంపాదించనుంది. కొత్తఓటర్ల నమోదులో భాగంగా కేంద్రం ఎన్నికల సంఘం 'స్వీప్' అనే కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం వద్ద 4,66,237 చ.అ. భారతదేశ భారీ చిత్రాన్ని 2500మంది విద్యార్థులు మంగళవారం రంగులతో వేశారు. మధ్యలో కేంద్ర ఎన్నికల సంఘం లోగోను తీర్చిదిద్దారు. దీనికోసం 350 టన్నుల ఉప్పు ఉపయోగించారు. అరగంటలో ఈ చిత్రాన్ని వేయడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. దీనిని సంస్థ ప్రతినిధి రాకేష్ కుమార్ వర్మ ధ్రువీకరించారు. ఈ ధ్రువీకరణపత్రాన్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆర్‌పీ సిసోడియా, కలెక్టర్ బి.లక్ష్మీకాంతంకు అందజేశారు. గతంలో ఇదే రికార్డు ఉత్తరప్రదేశ్ మీర్జాపూర్ పేరుతో ఉండేది.




దేశ చిత్ర పటానికి
రంగులద్దుతున్న విద్యార్థులు

# మన కీర్తి దేశమంత!

- పవిత్ర సంగమం వద్ద భారీ 'భారతదేశం'
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న జిల్లా

మధ్య పేజీల్లో





మ్యాప్‌ను చిత్రించే పనిలో నిమగ్నమైన విద్యార్థులు

# మన కీర్తి దేశమంత!

▶▶పవిత్ర సంగమం వద్ద భారీ భారతదేశం మ్యాప్

▶▶4,66,237 చదరపు అడుగుల్లో రంగవల్లులు

▶▶ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం దక్కించుకున్న జిల్లా



**విజయవాడ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) :** ఐఎస్‌వో గుర్తింపును సొంతం చేసుకున్న జిల్లా మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు రంగవల్లుల పేరుతో ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద 4,66,237 చదరపు అడుగుల విస్తీర్ణంలో గీసిన అతి పెద్ద భారతదేశ మ్యాప్‌తో జిల్లా పేరు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఎక్కింది.

నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 10.34గంటలకు రంగులతో రంగంలోకి దిగిన విద్యార్థినీ విద్యార్థులు 11.04 నిమిషాలకు (30 నిమిషాల్లో) దీనిని ముగించారు. సైకత శిల్పి బాలాజీ ప్రసాద్ ఈ స్థలాన్ని 120 బాక్సులుగా విభజించి భారతదేశ ఆకారాన్ని గీశారు. అందులో విద్యార్థినీ విద్యార్థులు కాషాయ, తెలుపు, పచ్చరంగులను అద్దారు. మధ్యలో కేంద్ర ఎన్నికల సంఘం లోగోను ఆవిష్కరించారు.

మ్యాప్‌లో ఉత్తరాది రాష్టాలకు పైభాగాన మదర్ ఇండియా కాలింగ్ అని, దక్షిణాది రాష్ట్రాల పక్కన ఎన్‌రోల్ ఓటర్ టుడే అని రాశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆర్‌పీ సిసోడియా హాజరయ్యారు.

ఈ ఈవెంట్‌ను పరిశీలించడానికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి రాకేష్ కుమార్ వర్మ వచ్చారు.

- లోగడ ఈ రికార్డును ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని మీర్జాపురం సొంతం చేసుకుంది. మొత్తం 4.20 లక్షల చదరపు అడుగుల ప్రదేశంలో అక్కడి విద్యార్థులు 50 నిమిషాల్లో ఈ భారీ భారతదేశ మ్యాప్‌ను చిత్రీకరించి రికార్డు సృష్టించారు.
- ఈ భారీ చిత్రపటాన్ని గీయడానికి 350 టన్నుల ఉప్పు, రంగులను ఉపయోగించారు.



రికార్డును అందుకుంటున్న కలెక్టర్ లక్ష్మీకాంతం



## జిల్లా ప్రజలకు ఈ విజయం అంకితం

**- కలెక్టర్**

జిల్లాలోని 47లక్షల మంది జనాభాకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నాం. ఓటు విశిష్టతను తెలియజేయడానికి విజన్ ఓటర్లను, ఎలిజిబుల్ ఓటర్లను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేశాం. ప్రస్తుతం ఓట్ల నమోదు ప్రక్రియలో 1.40 లక్షల మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారు. ఇప్పుడు ప్రపంచంలో 250 దేశాల్లో కృష్ణాజిల్లా ఒక స్థానాన్ని సంపాదించుకుంది. మొత్తం ఐదు వేల మంది ఈ విజయాన్ని వీక్షించారు.

## సంతోషదాయకమైన విషయం

ఓటర్ల నమోదుకు సంబంధించి నగరంలో చాలా ప్రచార కార్యక్రమాలను నిర్వహించాం. హాట్‌బెలూన్ల ద్వారా ప్రచారం చేశాం. బీఆర్టీఎస్ రోడ్డులో కొద్దిరోజుల క్రితం 3కే రన్ నిర్వహించారు. తాజాగా భారతదేశ భారీ మ్యాప్‌ను గీయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి జిల్లా పేరెక్కడం సంతోషదాయకం.

**- నివాస్, నగర కమిషనర్**

## సమష్టి కృషికి నిదర్శనం

విద్యార్థినీ విద్యార్థులు అరగంటలో భారీ భారతదేశ చిత్రపటాన్ని గీయడం అభినందనీయం. అన్ని శాఖ ఉద్యోగుల సమష్టి కృషికి ఈ రికార్డు నిదర్శనంగా నిలుస్తోంది.

**- బి.రాజకుమారి, నేరపరిశోధన విభాగం ఉపకమిషనర్**






# రికార్డుల.. రంగోలి

ఓటర్ల నమోదు.. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు స్వీప్.. స్వీప్ కార్యక్రమంలో భాగంగా లార్జెస్ట్ రంగోలి కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా యంత్రాంగం నిర్వహించింది. 4,66,279 చదరపు అడుగుల విస్తీర్ణంలో.. 350 టన్నుల ఉప్పు, రంగులను ఉపయోగించి.. సరిగ్గా 30 నిమిషాలలో ఇండియా మ్యాప్ రూపొందించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. అవార్డుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను ఐబీఆర్ నుంచి కలెక్టర్ బి. లక్ష్మీకాంతం స్వీకరించారు.

- 20లో ▶

సాక్షి
Wed, 31 October 2018
epaper.sakshi.com/c/33565403

# రంగోలీతో కృష్ణా జిల్లాకు రికార్డు

- 4,66,279 అడుగుల విస్తీర్ణంలో ఇండియా మ్యాప్ రూపకల్పన
- 2,500 విద్యార్థులు, 2 వేల మంది ఉద్యోగుల భాగస్వామ్యం

ఇబ్రహీంపట్నం: ఓటరు నమోదు, ఓటుహక్కు వినియోగంలో అవగాహన కల్పించే 'స్వీప్' కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంగళవారం నిర్వహించిన రంగోలీ కార్యక్రమంతో కృష్ణా జిల్లాకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. సుమారు 2,500 విద్యార్థులు, 2 వేల మంది ఉద్యోగుల భాగస్వామ్యంతో 4,66,279 అడుగుల విస్తీర్ణంలో భారీ స్థాయి ఇండియా మ్యాప్‌ను రూపొందించటం వల్ల ఈ రికార్డు సాధించారు. కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి సిసోడియా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. జిల్లా కలెక్టర్, ఎలక్టోరల్ అధికారి బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ.. జిల్లాలో 47లక్షల జనాభాకు గాను 32 లక్షల ఓటరు నమోదుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 30 నిమిషాల్లో రంగోలీతో ఇండియా మ్యాప్ రూపొందించటంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి రాకేష్ కుమార్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డును అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు విజయకృష్ణన్, బాబురావు, నగరపాలక కమీషనర్ నివాస్, డీసీపీ విజయకుమారి, డీపీవోలు, డీఎల్పీవోలు, తహసీల్దార్లు , ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సర్టిఫికెట్ అందజేస్తున్న సంస్థ ప్రతినిధి రాకేష్‌కుమార్



రంగోలీతో విద్యార్థులు సుందరంగా తీర్చిదిద్దిన ఇండియా మ్యాప్

సాక్షి Wed, 31 October 2018
epaper.sakshi.com/c/33563108

# రికార్డుల రంగోలీ !

- 4,66,279 చ.అ. విస్తీర్ణంలో 350 టన్నుల ఉప్పు, రంగులతో, 30 నిమిషాల్లో ఇండియా మ్యాప్
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



రూపుదిద్దుకున్న భారతదేశ పటం



రంగులద్దుతున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం(మైలవరం): పవిత్రసంగమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన లార్జెస్ట్ రంగోలీతో కృష్ణాజిల్లా ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిందని రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సిసోడియా తెలిపారు. ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం వద్ద ఓటర్ల నమోదు, ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేదుకు స్వీప్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లార్జెస్ట్ రంగోలీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైందన్నారు. ప్రజలకు మంచి సందేశం ఇచ్చేందుకు భారతదేశం పటంలో ఎన్నికల చిహ్నం ఉండే విధంగా రంగోలీని ఏర్పాటు చేశామన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ అందరి సమష్టి కృషితో 4,66,279 చదరపు అడుగుల విస్తీర్ణంలో రంగోలీతో ఇండియా మ్యాప్‌ను ఏర్పాటు చేయటం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించి చరిత్రపుటల్లో నిలిచిందన్నారు. జిల్లాలో 42లక్షల జనాభాకు 32లక్షల ఓటర్ల నమోదు లక్ష్యంగా సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. అనంతరం 122 గ్రిడ్లుగా విభజించిన స్థలంలో బాక్స్‌కు 11మంది విద్యార్థులు, ఆరుగురు ప్రభుత్వ సిబ్బందితో 350టన్నుల ఉప్పు, రంగులను ఉపయోగించి రంగోలీతో ఇండియా మ్యాప్‌లో ఎన్నికల చిహ్నం ఉండేలా తీర్చిదిద్దారు. ఈక్రమంలో విద్యార్థులు సిబ్బందితో ఆప్రాంతం కోలాహలంగా మారింది. తెలుపు, ఆకుపచ్చ, కాషాయం, నీలం రంగులతో ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. 10.35 గంటలకు ప్రారంభమైన రంగోలీ 11.05గంటలకు ముగిసింది. 30నిమిషాల్లో పూర్తిచేసి గతంలో ఉన్న రికార్డును బ్రేక్‌చేశారని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధి రాకేష్‌కుమార్ ప్రకటించారు. సీఈఓ సిసోడియా కలెక్టర్ బి.లక్ష్మీకాంతంకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో జేసీ విజయకృష్ణన్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్, జేసీ–2 బాబురావు, డీసీపీ రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి విజయభాస్కర్, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





మ్యాప్ సిద్ధపరిచే స్థలంలో అధికారులు, విద్యార్థులు, వలంటీర్ల సందడి

సాక్షి Wed, 31 October 2018
epaper.sakshi.com/c/33565719

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
అమరావతి
AMARAVATHI
బుధవారం 31 అక్టోబర్ 2018

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు

# రంగోలీకి ప్రపంచ గుర్తింపు

ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలలో చైతన్యం తేవడానికి కృష్ణాజిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం నిర్వహించింది. ఒక సామాజిక అవసరం కోసం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో భారీ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి. ఓటరుగా చేరడం, ఓటు హక్కును వినియోగించుకోవడం అనే రెండు అంశాలపై ప్రజలలో ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకురావడానికి వినూత్న రంగోలి కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద  మంగళవారం నిర్వహించారు. కార్యక్రమం వేరొక విధానంలో జరిగినా ఇప్పటికే నిత్య పంచహారతులు అందుకుంటున్న కృష్ణా, గోదావరి పుణ్యనదుల సంగమానికి రంగోలి కొత్త శోభను తెచ్చింది, అద్భుత కళ అక్కడ ఆవిష్కృతమైంది. అరగంట సమయంలో ***66,231*** చదరపు అడుగుల స్థలంలో రంగోలిని తీర్చి దిద్దారు. మొత్తం ***120*** గ్రిడ్‌లు ఏర్పాటు చేసి, ***350*** మెట్రిక్ టన్నుల ఉప్పును వినియోగించి ***2500*** మంది రంగోలిని తీర్చిదిద్ది విజయవాడ నగరాన్ని ఇండియా బుక్ ఆఫ్ రికార్డులోకి ఎక్కించారు.

( ప్రభన్యూస్ / ఇబ్రహీంపట్నం )










# భారీ రంగోలీ చిత్రమాలిక




















ఆంధ్రప్రభ Estd. 1938 Journalism first! | అమరావతి AMARAVATHI | బుధవారం | 31 అక్టోబర్ 2018

# రంగోలీకి ప్రపంచ గుర్తింపు

## - ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**ఇబ్రహీంపట్నం, అక్టోబరు 30 (ప్రభన్యూస్) :** కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద జరిగిన అతి పెద్ద రంగోలి కార్యక్రమం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొంది ఇండియా బుక్ ఆప్ రికార్డుల్లో చోటు సంపాదించడం అభినందనీయమని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆర్‌పి సిసోడియా పేర్కొన్నారు. ఓటరుగా నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించే స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద 4లక్షల 66 వేల 279 చదరపు అడుగుల రంగోలి కార్యక్రమానికి చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఘనతను సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, జిల్లాయంత్రాగాన్ని అభినందించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్ధ అని అన్నారు. ప్రజలకు ఒకసందేశం అందించాలనే ఉద్దేశ్యంతో భారత దేశపటం మధ్యలో ఎన్నికల చిహ్నం ఉండే విధంగా రంగోలి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎన్‌రోల్‌మెంట్ పద్ధతుల ద్వారా ఓటరు నమోదుతో పాటు ఎన్నికలలో ఓటు వేసే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నామని తెలిపారు. జనవరి 01,2019 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు రేపటిలోగా నమోదు కావాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, అయితే తుది ఎలక్ట్రోరల్ ప్రకటించేనాటికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరు నమోదు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ అందరి సమిష్టికృషితో 4లక్షల 66వేల 279 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డు రంగోలి కార్యక్రమం నిర్వహించి ప్రపంచ స్థాయిని ఆకర్షిండచం ద్వారా కృష్ణాజిల్లామరో సారి చరిత్ర పుటల్లోనమోదు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 2500 మంది విద్యార్థులు పాల్గొని కేవలం అరగంటలోనే రంగోలిని తీర్చిదిద్ది ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో గతంలో నమోదైన రికార్డును అదికమించడం జరిగిందని తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని మీర్జాపురంలో 55 నిమిషాలలో 4లక్షల 21 వేల చదరపు అడుగులలో ఉన్న రికార్డును నేటి రంగోలి కార్యక్రమం 30 నిమిషాలలోనే పూర్తి చేసి అధిగమించామని తెలిపారు. జిల్లాలో 47 లక్షల జనాభాకు 32 లక్షల ఓటర్లుగా నమోదు కావాల్సి ఉందని ఇప్పటికే 31లక్షల 51వేలు నమోదుఅయ్యారని తెలిపారు. రేపటిలోగా 32 లక్షలఓటర్ల లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నామని తెలిపారు. రెండు నెలల్లో లక్షా 40 వేల మంది కొత్తగా నమోదయ్యారని తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి రాఖేష్‌కుమార్ వర్మ మాట్లాడుతూ క్రమ శిక్షణతో తక్కువ సమయంలో గతంలో ఉన్న రికార్డును బ్రేక్ చేయడం ద్వారా జిల్లాయంత్రాగం పనితీరుకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు. ఉదయం 10.35 గంటలకు రంగోలి ప్రారంభమై 11.05కి అర గంటలోపే పూర్తి చేసి గతంలో ఉన్న రికార్డును బ్రేక్ చేశారనిఅన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్ , విజయవాడ మున్సిపల్ కమీషనర్ జే శ్రీనివాస్, జేసీ-2 బాబురావు, లు విజయవంతం చేశారు. డీసీపీ విజయకుమారి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికార్లు సీహెచ్ రంగయ్య, జీవి సత్యవాణి, డీఎస్‌వో నాగేశ్వరరావు, జిల్లా టూరిజం అదికారి వెలగా జోషి , ఇబ్రహీంపట్నం తహాశీల్దారు కట్టా వెంకటశివయ్య, సీఐ పవన్‌కిషోర్‌లు ఎంపీడీవోలు, వివిధ కలాశాలలకు చెందిన విద్యార్ధులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి
విజయవాడ

బుధవారం అక్టోబర్-31 2018




# రంగోలి భారత్

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

వార్త 7లో

పవిత్ర సంగమం వద్ద 2500 మంది వాలంటీర్లు తీర్చిదిద్దిన రంగోలి

# రంగోలి భారత్







రంగులు అద్దుతున్న యువత

- ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన
- అరగంటలో 4,66,293 చదరపు అడుగుల భారతదేశ చిత్రానికి రంగులు అద్ది రికార్డు
- పాల్గొన్న 2500 మంది యువతీయువకులు
- ప్రపంచ స్థాయిలో గుర్తింపు
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం**

కృష్ణా జిల్లాలో నిర్వహించిన అతిపెద్ద రంగోలి కార్యక్రమం ప్రపంచస్థాయిలో గుర్తింపు పొంది ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించడం అభినందనీయమని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆర్‌పి. సిసోడియా అన్నారు. ఓటరుగా నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంగళవారం జరిగిన రంగోలి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కేవలం అరగంట వ్యవధిలో 4,66,293 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారతదేశ చిత్రానికి 2500 మంది యువతీ యువకులు రంగులను అద్ది రికార్డు సృష్టించారు. మంగళవారం ఉదయం పదిగంటలకు ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం వద్ద మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు భారీగా తరలివచ్చారు. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో జరిగిన రంగోలి కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొని భారత దేశ చిత్రానికి రంగుల అద్దడాన్ని పర్యవేక్షించారు. ఎట్టకేలకు అనుకున్న సమయానికి చిత్రానికి రంగులు అద్దడంలో విద్యార్థులు విజయం సాధించడంతో కలెక్టర్ లక్ష్మీకాంతం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కృష్ణా జిల్లా పేరును గర్వంగా చెప్పుకునే విధంగా రికార్డు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కృష్ణా జిల్లా చరిత్రలో ఇది ఒక మైలురాయి అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపురంలో నమోదైన 4.21 లక్షల చదరపు అడుగుల రంగోలిని 50 నిముషాలలో గిన్నిస్ బుక్ రికార్డు సాధించగా ఆ రికార్డును అధికమించిన కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మరో రికార్డు ప్రస్తుతం బుక్ ఆఫ్ రికార్డు ఇండియాలో స్థానం సంపాదించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 47 లక్షల జనాభాకు 32 లక్షలు ఓటర్లుగా నమోదు కావాలని దీనిలో భాగంగా ఇప్పటికే 31.51 లక్షలు నమోదు అయ్యారని రేపటిలోగా 32 లక్షల ఓటర్ల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. అనంతరం బుక్ ఆఫ్ రికార్డ్సు వారు కలెక్టర్‌కు అవార్డును ప్రాధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధి రాఖేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో తక్కువ సమయంలో గతంలో ఉన్న రికార్డును బ్రేక్ చేయడం జిల్లా యంత్రాంగ పనితీరుకు నిదర్శనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్, విఎంసి కమిషనర్ జె.నివాస్, జేసీ2 పి.బాబూరావు, డిసిపి విజయకుమారి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారులు సిహెచ్ రంగయ్య, జివి సత్యవాణి, డిఎస్‌ఒ కె.నాగేశ్వరరావు, టూరిజం అధికారి వెలగా జోషి, మండల తహశీల్దారు వెంకట శివయ్య, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





అవార్డు అందుకుంటున్న కలెక్టర్



రంగోలీలో పాల్గొన్న కలెక్టర్





ఆనందోత్సాహాల్లో అధికారులు






భారత పటాన్నితీర్చిదిద్దుతున్న వాలంటీర్లు

ఆంధ్రభూమి విజయవాడ
బుధవారం, 31 అక్టోబర్ 2018




లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సాధించిన అతిపెద్ద 'ఇండియా రంగోలీ'. (ఇన్‌సెట్) హర్షం వ్యక్తపరుస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, తదితరులు

# అర్హులందరికీ ఓటుహక్కు

★ చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆర్పీ సిసోడియా

★ ఘనంగా రికార్డు స్థాయి ఇండియా రంగోలీ

విజయవాడ (కార్పొరేషన్), అక్టోబర్ 30: ఓటు నమోదుపై అవగాహన, చైతన్యం కల్పించే ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఇండియా రంగోలీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పవిత్ర సంగమం వద్ద మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 4లక్షల 66వేల 279 చదరపు అడుగుల విస్తీర్ణంలో వేసిన అతిపెద్ద రంగోలి అరుదైన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటుసాధించడం అభినందనీయమని, ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఓటు నమోదు ప్రచార రంగోలి కార్యక్రమం కలెక్టర్ బీ లక్ష్మీకాంతం, ఇతర అధికార యంత్రాంగం ఘనతగా నిలుస్తుందని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఆర్పీ సిసోడియా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిసోడియా మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, ప్రజలకు ఒక సందేశం అందించాలన్న ఉద్దేశ్యంతో భారత దేశ చిత్రపటం మధ్యలో ఎన్నికల చిహ్నం ఉండే విధంగా ఇండియా రంగోలి నిర్వహించడం హర్షణీయమన్నారు. సిస్టమేటిక్ ఎడ్యుకేషన్ ఎన్‌రోల్‌మెంట్ పద్ధతుల ద్వారా ఓటరు నమోదుతో పాటు ఎన్నికలలో ఓటు వేసే విధంగా ప్రజలలో చైతన్యం పరుస్తున్నట్లు తెలిపారు. జనవరి 1, 2019 నాటి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బుధవారం లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం జరుగుతుందని, అయితే తుది ఎలక్ట్రోరల్ జాబితా ప్రకటించేనాటికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బీ లక్ష్మీకాంతం, జిల్లా ఎలక్ట్రోరల్ అధికారి బీ లక్ష్మీకాంతం మాట్లాడుతూ అందరి సమష్టి కృషితో ఎంతో కష్టతరమైన ఈకార్యక్రమాన్ని అత్యంత సురభంగా నిర్వహించడం జరిగిందన్నారు. 4లక్షల 66వేల 279 అడుగుల విస్తీర్ణంలో వేసిన అతిపెద్ద రంగోలి కార్యక్రమం ఇండియా బుక్ ఆఫ్ రికార్డు నమోదు కావడం ప్రపంచ స్థాయిని ఆకర్షించడం ద్వారా జిల్లా ఘతన చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. 2500 మంది యువతులు పాల్గొన్న ఈ

*(మిగతా 6లో)*



ఆంధ్రభూమి

విజయవాడ

బుధవారం, 31 అక్టోబర్ 2018

## అర్హులందరికీ ఓటుహక్కు

రంగోలి కేవలం అరగంట సమయంలోనే సిద్ధం చేశారని, ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీర్జాపురంలో 55 నిమిషాలలో 4లక్షల 21వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వేయగా, నేడు 30నిమిషాలలోనే పూర్తిచేసి ఆ రికార్డును అధిగమించామన్నారు. జిల్లాలో 47లక్షల మంది జనాభాకు 32లక్షల మంది ఓటర్లుగా నమోదుకావాల్సి ఉండగా, ఇప్పటికే 31 లక్షల 51వేల మంది ఓటర్లు నమోదు అయ్యారని, రేపటిలోగా మిగిలిన 32 లక్షల మంది నమోదును పూర్తిచేసే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా జిల్లాలో ఓటరు నమోదుకై నిర్వహిస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయని, దీనిలో భాగంగా గత రెండు నెలలుగా 40వేల మంది నూతన ఓటర్లను నమోదు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధి రాఖేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో తక్కువ సమయంలో గత రికార్డును బ్రేక్ చేస్తూ రికార్డు సృష్టించడం జిల్లా యంత్రాంగం పనితీరుకు నిదర్శనమని అభినందించారు. 4లక్షల 66వేల 231 విస్తీర్ణాన్ని 122 గ్రిడ్‌లుగా విభజించి 350 టన్నుల ఉప్పును వినియోగించి ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రంగోలి 11 గంటలకు కేవలం 30 నిమిషాల్లోనే పూర్తి చేసి కొత్త రికార్డు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జే ఉదయభాస్కరరావు, రెవెన్యూ డివిజినల్ అధికారులు సిహెచ్ రంగయ్య, జీవీ సత్యవాణి, కె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**VOTERS** AWARENESS

A view of Maha Rangoli in India Map for Voters awareness at Pavitra sangamam near Vijayawada on Tuesday. A big Rangoli to create awareness about voters enrolment programme created new world record and got place in the India book of records at Ibrahimpatnam of Krishna district on Tuesday. The Rangoli was drawn in various colours in 4,66,279 square feet area in 30 minutes and got place in the record book. — *DC*

విజయవాడ వార్త



బుధవారం 31, అక్టోబరు 2018




*పవిత్రసంగమంలో 2550 మంది రూపొందించిన రంగుల భారతదేశం*

# ప్రపంచ చరిత్రలో...
# కృష్ణాజిల్లాకు మరో కలికి తురాయి
# హర్షాతిరేకంలో కృష్ణావాసులు

- పవిత్ర సంగమంలో అరుదైన భారీ రంగోలీ
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో మీర్జాపూర్ రికార్డు బ్రేక్ చేసిన యువత
- **30** నిమిషాలలో **10.7** ఎకరాల విస్తీర్ణంలో భారతదేశ చిత్రపటం
- ఓటరు నమోదు ప్రచారంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం
- కలెక్టరు లక్ష్మీకాంతం యంత్రాంగానికి ప్రశంసల వర్షం
- ఎన్నికల కమీషన్ అధికారుల ప్రశంసలు

**ఇబ్రహీంపట్నం అక్టోబరు 30 ప్రభాతవార్త**

కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నంలోనిర్వహించిన అతిపెద్ద రంగోలి కార్యక్రమం ప్రపంచరికార్డునుసాధిం చింది. గోదావరి,కృష్ణానదుల సంగమ ప్రదేశం పవిత్రసంగమం మరోసారి ప్రపంచ రికార్డులలోకి ఎక్కింది.ఈ సందర్భంగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో గతంలో ఉత్తరప్రదేశ్‌లోని



**విజయసూచికను చూపుతున్న కలెక్టర్,జె.సి,ఇతర జిల్లా అధికారులు**

మీర్జాపూర్ రికార్డును అధిగమించి భారతదేశ చిత్రపటాన్ని 4,66,279 చ.అడుగులలో 30 నిమిషాలలోనే పూర్తిచేయటం గొప్ప విషయమని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆర్.పి.సిసోడియా ప్రశంసించారు. ఈ రంగోలి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధజగా పాల్గొని జిల్లా యంత్రాంగం కొత్త ఓటర్ల నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలను చైతనయవంతులను చేయటంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేయడంపట్ల కలెక్టర్ లక్ష్మీకాంతం,జిల్లా యంత్రాంగాన్ని ఆయనప్రత్యే కంగా అభినందించారు. ప్రజాస్వామ్యదేశంలో ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, అన్నారు.ప్రజలకు సందేశ: ఇవ్వాలన్న లక్ష్యంతో భారతదేశ చిత్రపటం మధ్యలో ఎన్నికలసంఘం యొక్క చిహ్నం ఉండేలా ఇండియా రంగోలి నిర్వహించటం అభజనందనీయమని అన్నారు.సిస్ట మాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్‌రోల్‌మెంట్ ప్రోగ్రాం ఓటరు నమోదుతోపాటు

6లో...

# కృష్ణాజిల్లాకు మరో కలికి తురాయి
# హర్షాతిరేకంలో కృష్ణావాసులు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలలో ఓటువేసే విధ:గా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని అన్నారు.2019 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు బుధవారం సాయంత్రం లోగా ఓటరుగా నమోదు కావా లన్నారు.ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు.ఓటర్ల జాబితా ప్రకటించే చివరిరోజు వరకు నమోదు కొనసాగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ జిల్లా ఎలక్టోరల్ ఆఫీసర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ అందరి సమిష్టికృషితో ఈ అరుదైన ఇండియా బుక్ ఆప్ రికార్డ్సులో ఈ రంగోలి కార్యక్రమం నమోదై ప్రపంచ చరిత్రలో కృష్ణాజిల్లా మరో రికార్డుతో నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో 2500 మంది పాల్గొని కేవలం అరగంటలో 4,66,279 చదరపు అడుగుల విస్తీర్ణంలో దేశపటాన్ని రంగులలో చిత్రిం చారని అన్నారు.గతంలో మీర్జాపూర్‌లో 4,21,000 చ.అడుగులలో 55 నిమిషాలలో గల రికా ర్డును 30 నిమిషాలలోనే అధిగమించామని తెలిపారు.జిల్లాలో 47 లక్షల జనాభాకు గాను 32 లక్షలు ఓటర్లుగా నమోదుకావాలని లక్ష్యంగా నిర్దేశజంచుకొన్నామని అన్నారు.కాగా ఇప్పటి వరకు 31 లక్షల 51 వేలమంది నమోదయ్యారని బుధవారం నాటికి లక్ష్యాన్ని పూర్తిగా సాధించగలమ ని ఆశాభావం వ్యక్తం చేశారు.గత 2 నెలల్లో కొత్తగా 1 లక్షా 40 వేలమంది తమఓట్లు నమోదు చేసుకున్నారని తెలిపారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధి రాకేష్‌కుమార్ వర్మ మాట్లాడుతూ అందరూ క్రమశిక్షణతో అతి తక్కువ సమయంలో గతంలోఉన్న రికార్డును బ్రేక్ చేసి కొత్తరికార్డును సృష్టించారని అన్నా రు.జిల్లాయంత్రాంగం పనితీరుకు ఇది నిదర్శనమని ప్రశంసించారు.4లక్షల 66వేల 279 చ.అ డుగుల విస్తీర్ణాన్ని 122 గ్రిడ్‌లుగా విభజించి,350 టన్నుల ఉప్పును ఉపయోగించి రంగోలి అతి తక్కువ సమయంలో పూర్తిచేయటం ఒక రికార్డుగా పేర్కొన వచ్చని అన్నారు.ఉదయం 10.35 నిమిసాలకు ప్రారంభించి 11.05 గంటలకు పూర్తిచేశారని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆసాంతం కలెక్టర్ లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ విజయ కృష్ణన్,జె.సి-2 బాబూరావు,విజయవాడ నగర పాలకసంస్థ కమీషనర్ జె.నివాస్‌లు నేతృత్వం వహించి పర్యవేక్షించగా డి.సి.పి విజయకుమారి

శాంతి భద్రతలు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు,ఆర్.డి.ఓలు సి.హెచ్.రంగయ్య, జి.వి.సత్యవాణి, డి.ఎస్.ఓ నాగేశ్వరరావు,జిల్లా పర్యాటక శాఖ అధికారి వెలగా జోషి,జిల్లాలోని పలువురు తహసీల్దారులు,ఎం.పి.డి.ఓలు,సిబ్బంది పాల్గొ న్నారు.

THE HINDU
IBRAHIMPATNAM (KRISHNA DISTRICT), OCTOBER 31, 2018

# Gigantic rangoli feat to promote voter enrolment



A view of the rangoli painted to create awareness on voter enrolment, at Pavithra sangamam near Vijayawada.

**Clear picture of revision of voter lists to emerge by November-end**

The vast banks of the Krishna at the Pavitra Sangamam, confluence point with the Godavari in Ibrahimpatnam, turned into a huge canvas with a message to youth on Tuesday.

"Enrol as a voter." The message written on 4,66,279 sq. ft. was loud and clear. It was aimed at promoting enrolment under the Systematic Voters' Education and Electoral Participation (SVEEP) programme.

For the district administration to beat the record of painting rangoli in 4.2 lakh sq. ft. in 50 minutes at Mirzapur in Uttar Pradesh, it took the contribution of over 1,200 volunteers including students and government employees. At the stroke of 10.35 am, volunteers positioned in each of the the 120 designated rectangular blocks, into which the entire area of 4.66 lakh square feet was demarcated, began picking up the

salt in buckets and trolleys and spread the same on the land. Precisely half an hour later, the canvas turned into blue featuring India's map, the symbol of the Election Commission within it and the message.

"It was not meant to merely break a record but an exercise to draw the attention of youth eligible to vote and also existing voters to enrol and cast valuable votes in the coming elections," said Chief Electoral Officer R.P. Sisodia who witnessed the feat.

He said the aim was to improve the electoral population ratio in the State. About revision of voters lists Mr. Sisodia said the survey was going on and a clear picture would emerge by the end of November.

## Collector leads

Collector B. Lakshmikantham, who led the campaign, said the event found a place in the India Book of Records as the 'Largest rangoli for voter enrolment'. About 2,500 people took part.

In Krishna, 32 lakh of the 47 lakh population have the right to vote and so far 31.51 lakh have enrolled. In the past two months 1.40 lakh people have enrolled and the target will be met by October 31, the last day for enrolment, Mr. Lakshmikantham said. Joint Collectors Vijaya Krishnan and P. Babu Rao, Vijayawada Municipal Commissioner J. Nivas, DCP (Crimes) B. Rajakumari and others took part.


India


ENROLASVOTER
TODAY


INDIA
BOOK OF RECORDS
India
Book of Records
Extra ordinary feats... Extra Ordinary People
Krishna District invites you to witness and participate in World's lar
RANGOLI
creation attempt
on
30-10-2018 9.00 A.M
Pavitra Sangamam
Vijayakrishnan I.A.S.,
Joint Collector, Krishna District
J.Nivas, I.A.S.,
Municipal Commissioner
Vijayawada
Lakshmikantham, I.A.S.,
Collector, Krishna District



ఈనాడు అమరావతి ఆదివారం 28 అక్టోబరు 2018

# 30న రంగుల హోలీ

☛ గిన్నిస్ రికార్డుకు రెవెన్యూ యంత్రాంగం యత్నం

☛ ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకే

**ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే:** రంగవల్లితో అతి పెద్ద భారతదేశ చిత్రపటాన్ని ఆవిష్కరించేందుకు ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వేదిక కాబోతోంది. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై సూచనలు ఇవ్వడానికి జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం సంగమం వద్దకు వచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సంగమం వద్ద పది ఎకరాల స్థలంలో ఈ నెల 30వ తేదీన రంగవల్లిని ఏర్పాటు చేయనున్నారు. దీనికి రంగుల హోలీగా నామకరణం చేసి వెయ్యి మంది కళాశాల విద్యార్థులతో రెండు గంటల సమయంలో త్రివర్ణం కలిగిన అతి పెద్ద భారతదేశ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటుసంపాదించాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. నిపుణుడి ఆధ్వర్యంలో వెయ్యి మంది కళాశాల విద్యార్థులు పాల్గొని రంగవల్లిని రూపొందిస్తారు. గతంలో కేరళలో నెలకొల్పిన రికార్డును ఈ సారి అధిగమించేందుకు యంత్రాంగం కృషి చేస్తోంది. ఇప్పటికే ఆ ప్రాంతాన్ని కొండపల్లి, ఇబ్రహీంపట్నం పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేశారు. మండల అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నారు.




రంగవల్లిలో వేసే భారతదేశ నమూనా చిత్రం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

# ఓటరు నమోదుపై అవగాహనకు నేడు రంగోలీ

## పవిత్ర సంగమం వద్ద ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

విజయవాడ (కార్పొరేషన్), అక్టోబర్ 29: ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, ఓటు నమోదుపై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం పవిత్ర సంగమం వద్ద నిర్వహిస్తున్న లార్జెస్ట్ రంగోలీ ప్రోగ్రాంకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమం లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో కూడా నమోదవుతున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కలెక్టర్ బీ లక్ష్మీకాంతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పర్యవేక్షిస్తున్నారు. సోమవారం రంగోలీ నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎటువంటి లోటుపాట్లకు తావివ్వకుండా విస్తృత చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రంగోలి కార్యక్రమంలో పాల్గొనే వారితోపాటు వీక్షించేందుకు విచ్చేసే సందర్శకులకు సైతం ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. 4లక్షల 66వేల 279 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2550 మంది కళాశాల విద్యార్థులు పాల్గొనే లార్జెస్ట్ రంగోలి కార్యక్రమంలో ఇండియా మ్యాప్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ విజయకృష్ణణ్, తహశీల్దార్లు కే శివయ్య, ఇంతియాజ్, బాషా, అబ్దుల్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.





# రంగోలి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీకాంతం



**రంగోలి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం**

**ఇబ్రహీంపట్నం, అక్టోబరు 29 (ప్రభన్యూస్) :** ఓటరు నమోదుపై అవగాహన కల్గించేందుకు లార్జెస్టు రంగోలి ప్రో గ్రాం ఫర్ ఓటర్ అవేర్‌నెస్ కార్యక్రమానికి అన్ని ఏర్పాటు? పూర్తి చేయాలని జిలా? కలెక్టర్ లక్ష్మీకాంతం అదికారి ను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద మంగళవారం నిర్వహించే ఇండియా బుక్ ఆప్ రికార్డ్సు లార్జెస్టు రంగోలి కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాటి ను సోమవారం జిలా? కలెక్టర్ లక్ష్మీకాంతం, జాయింటి కలెక్టర్ విజయకృష్ణన్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాటా? డుతూ ఓటు విలువ తెలుపుతూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు యువతకు అవగాహన కల్గే విధంగా మంగళవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా 4లక్షల 66వేల 279 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండియా మ్యాప్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 2550 మంది వివిధ కలాశాలలకు చెందిన యువ ఓటరు? పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. ఎలాంటి లోటు పాటు? లేకుండా ఏర్పాటు? ఉండాలని, అదికారు?కు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాటు? పరిశీలనలో తహశీల్దారు? కట్టా శివయ్య, ఇంతియాజి భాష, అబ్దులి రెహ్మాన్, వివిధ శాఖల అదికారు? పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ
Tue, 30 October 2018
epaper.prabhanews.com/c/33531728

# రంగోలి కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీకాంతం

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 29 (ప్రభన్యూస్): ఓటరు నమోదుపై అవగాహన కల్గించేందుకు లార్జెస్టు రంగోలి ప్రో గ్రాం ఫర్ ఓటర్ అవేర్‌నెస్ కార్యక్రమానికి అన్ని ఏర్పాటు? పూర్తి చేయాలని జిలా? కలెక్టర్ లక్ష్మీకాంతం అదికారులను ఆదేశించారు. ఇబ్రహీం పట్నం పవిత్రసంగమం వద్ద మంగళ వారం నిర్వహించే ఇండియా బుక్ ఆప్ రికార్డ్సు లార్జెస్టు రంగోలి కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాట్ల ను సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీ కాంతం, జాయింట్ కలెక్టర్ విజయ కృష్ణన్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

మాట్లాడుతూ ఓటు విలువ తెలుపుతూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు యువతకు అవగాహన కల్గే విధంగా మంగళవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా 4లక్షల 66వేల 279 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండియా మ్యాప్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 2550 మంది వివిధ కలాశాలలకు చెందిన యువ ఓటర్లు పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. ఎలాంటి లోటు పాటులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, అదికారులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏర్పాట్లు పరిశీలనలో తహశీల్దార్లు కట్టా శివయ్య, ఇంతియాజ్ భాష, అబ్దుల్ రెహ్మాన్, వివిధ శాఖల అదికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 30 October 2018
epaper.prabhanews.com/c/33531880

# రంగోలీ ప్రోగ్రాం ఏర్పాట్లు పూర్తి చేయండి

## కలెక్టర్ ఆదేశాలు

ఇబ్రహీంపట్నం (మైలవరం) : పవిత్ర సంగమం వద్ద ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం మంగళవారం నిర్వహించే లార్జెస్ట్ రంగోలీ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. విజయకృష్ణన్ రెవెన్యూ సిబ్బందితో కలిసి సోమవారం పవిత్ర సంగమం ప్రాంతం వద్ద రంగోలీ కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఓటు విలువ తెలిపేందుకు ఈ రంగోలీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా 4,66,279 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండియా మ్యాప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిస్తుందన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 2,550 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా కార్యక్రమం జరగాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్లు కేవీ శివయ్య, ఇంతియాజ్ బాషా, అబ్దుల్ రెహ్మాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 30 October 2018
epaper.sakshi.com/c/33534250

# నేడు 'లార్జెస్ట్ రంగోలి'

- ఓటు నమోదుపై అవగాహన
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశం

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : ఓటరుగా నమోదు కల్పించే లార్జెస్ట్ రంగోలి ప్రోగ్రాం ఫర్ ఓటర్ అవేర్‌నెస్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం పవిత్ర సంగమం వద్ద మంగళవారం నిర్వహించే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు లార్జెస్ట్ రంగోలి కార్యక్రమానికి చేపడుతున్న ఏర్పాట్లను సోమ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా దుతూ ఓటు విలువను తెలుపుతూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు యువతకు

- మిగతా 2లో..



## నేడు 'లార్జెస్ట్ రంగోలి'

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా 4 లక్షల 66 వేల 279 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండియా మ్యాప్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన 2,550 మంది యువ ఓటర్లు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, అధికారులు విధులు సక్రమంగా నిర్వహించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్, తహశీల్దార్లు కె.శివయ్య, ఇంతియాజ్ భాషా, అబ్దుల్ రెహ్మాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.